# ముసలినోసలుపై వయసురేఖలు

- జాతశ్రీ




వెన్నెల...

-మీ కెలా కన్పిస్తుందో, అన్పిస్తుందో కాని...

నా కయితే- చాలా చాలా అసహనంగా, గుండె గదిలో నిప్పులారబోసినట్టో, మనసు పొరల్లో మరమేకులు కదులుతున్నట్టో... 'బాబోయ్, ఫరమ కిరాతకునికైనా ఈ బాధలొద్దురా భగవాన్...' అనుకునేలా వుంటుంది.

ఇదంతా- మా ఆవిడ లేనందువలన కలిగిన పరిణామమనీ, ఓ రకమైన పరితాపమనీ, వికారమనీ - వగైరా, అనే వారెవరైనా, అరవయ్యో పడిలోవున్న నా కటువంటి కఠోరాన్ని అంటగట్టే వారెవరినైనా... పుచ్చపువ్వులాంటి వెన్నెల్లో నిలబెట్టి, వాళ్లు అసహనంతో అల్లలాడుతుంటే ఆహ్లాదంగా ఆనందిస్తానని - పోయిన మా ఆవిడ సాక్షిగా ప్రమాణం చేయగలను.

మా ఆవిడ పోయిందంటే... అలిగి ఏ అన్న కాడికో పోయిందని కాదు. ఏ కూతురునో, మనుమడినో చూసి మురిసేందుకు అంతకన్నాకాదు. మొత్తానికే సున్నా చుట్టేసింది. ముప్పయి నాలుగేళ్ళ అనుబంధాన్ని నిర్లిప్తంగా తెంపేసుకుని, నిర్మొహమాటంగా మూట గట్టేసిందంటే - ఖర్మగా నాల్రోజులు ఏడ్చి సరిపెట్టుకున్నాను గాని, 'వెన్నెల' విషయంలో అలా అనుకోలేను.

ఇంతకూ వెన్నెల ఊసు మీకు చెప్పనే లేదు కదూ?...

-ఈ అరవైలో నా ఇరవైనాలుగు గురించి చెప్పాలంటే కొంచం కష్టమే. అందుకు ఎంతో ధైర్యమూ, నిజాయితీ కావాలి. అవి నాలో లేవనడానికి వెన్నెలే సజీవ సాక్ష్యం! అవే గనుక నాలో ఆవగింజంత పరిమాణంలో నైనా వుంటే- నా కివాళ వెన్నెల యిప్పటిలా కాకుండా, పిండారబోసినట్టు, చల్లదనం పరచినట్టు, మమతానురాగాలు ఆలపిస్తున్నట్టు వుండేది.

ప్చ్! చేజేతులా... వెధవ సెంటిమెంట్లతో ...

ఇంతకూ వెన్నెల ఎవరంటారా?

ఎవరని చెప్పను?... ఆమె నా కేమవుతుందని చెప్పను?

ఈ ఇరవై నాలుగులో అయితే - నండూరి వారి ఎంకిగా, బాపుగారి బొమ్మగా, కృష్ణ శాస్త్రి గారి ఊర్వశిగా... చెప్పుదును.

ఇప్పుడు ఏం చెప్పను?




**ఒకటి కొంటే మరొకటి "ఫ్రీ" అంటారెందుకు?**

"స్టాకు" పేరుకుపోయి "ఫ్యాక్టరీ"లు పడుకున్నప్పుడు!

* * *

**ఎం.ఎల్.ఏ.లు అంతా ఎప్పుడు సంతోషిస్తారు?**

"మండలాల రాబడి" వాళ్ళ చేతుల్లో పోసి "ఖర్చు" పెట్టమన్నప్పుడు!

* * *

**వధూవరులను "ఏడడుగులు" నడిపిస్తారెందుకు?**

కనీసం "ఏడేళ్ళు" అయినా నవ్వుతూ "కాపురం" వెలగబెడ్తారని!

* * *

**"తల్లి" చేతి అన్నం "చేదు"గా ఎప్పుడు ఉంటుంది?**

పక్కలోకి "పెళ్ళాం" రాగానే!

* * *

**పుణ్యానికి పోతే, "పాపం" ఎదురవ్వడమంటే...?**

"రోడ్డు"మీద వెడుతున్న "ఆవు"కు దగ్గరగా వెళ్ళి "దణ్ణం" పెట్టబోతే అది కుమ్మి పారెయ్యడం!

* * *

**"ఆపదలు" ఎప్పుడు వస్తాయి?**

"సంసారం" "హాయి"గా నడుస్తున్నప్పుడు!

* * *

**"గొప్ప పేరు" తెచ్చుకునే "కొడుకు" ఎవరు?**

చిన్నప్పుడే ప్రక్కింటివాళ్ళ దొడ్లో నుంచి "కొబ్బరికాయ" ఎత్తుకొచ్చినవాడు!

* * *

**తరచూ పార్టీ మార్చే నాయకుడికి "ఎన్నికల గుర్తు"గా ఏమిస్తే బాగుంటుంది?**

"కప్ప"!

* * *

**ఇంట్లో "బడ్జెట్" దేనికి?**

ప్రక్కింటివాళ్ళను "బదుళ్ళ"తో చంపకుండా ఉండటానికి!

* * *

**డ్రింక్ ఫ్యాక్టరీ "యజమాని" రోజూ ఎవరిని పూజిస్తాడు?**

"సూర్యుణ్ణి"!

ఒక మహా సముద్రంలో దాగిన ముత్యం!

జీవితాన్నొక అనుభూతి పర్వంగా మార్చుకునే అవకాశాన్ని, బంధాలూ, బాధ్యతలంటూ జారవిడ్చుకొని, వెన్నెల రూపం కంటిలో నలుసులా మారి, తప్పుచేశాననే అపరాధ భావనతో మగ్గిపోయిన నేను.... ఇన్నాళ్ళకు ఆ సముద్రపు దాపులో నిల్చొని, ఆనాటి అనుభూతుల్ని నెమరేసుకోవాలని... ఆమె కనిపించిన వారం రోజులుగా తహతహలాడుతున్నాను.

నిజమే - నా కిప్పుడే బంధాలూ లేవు. ఏ బాధ్యతలూ లేవు. ఏ సరిహద్దులూ లేవు. నా స్వేచ్ఛకు అవధులు లేవు.

నేనుద్యోగం వెలిగించిన రోజుల్లోనే మా ఆవిడ తోడ్పాటుతో నా ఇద్దరు కూతుళ్ళనూ సంస్కారవంతులకు శ్రీమతులుగా మార్చేశాను. ఇప్పుడెవరూ ఏ విషయంలోనూ అసంతృప్తి లేదు. పిల్లా పాపలతో ఇద్దరి సంసారాలూ నాకు పచ్చ తోరణంలా వున్నాయి.

నాకే బంధాలూ, బాధ్యతలూ లేవు. చీకూ చింతా లేదు.

భార్యా వియోగినినే గాని, మరో రకం బాధేదీ లేదు నాలో.

కాని - ఊహించని ఉల్క నేల రాలినట్టుగా, నక్షత్రం నా దోసిలో నిలిచినట్టుగా గత శుక్రవారం- సరిగా వారం క్రితం మార్కెట్ సెంటర్‌లో వెన్నెల తారస పడింది.

ఆ... ఆ వెన్నెల.... ఆనాటి నా వెన్నెల.

"మీరు.... మీరు సీతాపతి కదూ?..."

తల నిలువునా ఆడించాను. కళ్ళలోకి దూసుకొచ్చిన ఆనందం తడిగా రూపొందుతుంటే.... తడబడుతూ 'వెన్నెలవు కదూ?' అన్నాను.

ఆమె నా లానే తలాడించినా నా కళ్ళలా ఆమె కళ్ళు ఆనందంతో మెరిసిపోలేదు.

పరీక్షగా చూశాను. వెన్నెల నొసట చంద్రుడు లేడు. ఏకాకిగా మిగిలిన నాకు ఆ బాధ గురించి తెలుసు.

బోసి నొసలుతో వెన్నెల! బోడి చేతులతో వెన్నెల!

వెన్నెల గుండెలవిసేలా గుంభనంగా ఏడుస్తుంది అనుకొని, ఊరడింపు స్వరంతో, జాలిగా, "ఎంతకాలమయింది వెన్నెలా?" అన్నాను.

చెప్పింది.

ఉలిక్కిపడ్డాను. నా ఉలికి పాటును గమనిస్తూ, "ఏమయింది?" అన్నట్టుగా చూసింది వెన్నెల.

"ఏం కాలేదు" అనేలా తలాడించి, "మా ఆవిడ కూడా సరిగ్గా అదే రోజు... ఆశ్చర్యంగా వుందే?" అన్నాను.

"నిజమా?"

ఒక 'నిజాన్ని'- 'నిజమా?' అని రెట్టించడంతో ఆమె ఆంతర్యం ఆ క్షణంలో తట్టకపోయినా, ఆ తర్వాత కావాలని నేను సాగదీసుకొన్న ఆలోచనల్లో... నా మనోవాంఛల కనుకూలంగా స్థిరపరుచుకొన్న భావంతో మనస్సు ఉబ్బితబ్బిబ్బయింది.

అందుకే

ఆమె దాపుగా వెళ్ళి, గతం తవ్వి, నవ్వుకోవాలని తహతహ!

పైగా నా కిప్పుడే బంధాలూ, బాధ్యతలూ లేవు. తప్పేం కాదు.



## లో బడ్జెట్ జ్యూవెలరీ ప్లాన్

సహజంగా మహిళలందరికీ ఇతరుల కంటే భిన్నంగా, అందంగా కనిపించాలనే కోరిక ఉంటుంది. తమ దుస్తులు, నగలు చూపరులను కట్టిపడేసేవిగా ఉండాలని వారు కోరుకుంటారు. కానీ అందరికీ ఇలాంటి కోరికలు తీరవు. ,ముఖ్యంగా మధ్యతరగతి మహిళలకు ఇవి అందని ద్రాక్ష పళ్ళుగానే ఉంటాయి. కేవలం భారీ బడ్జెట్‌తోనే అందంగా, భిన్నంగా కనిపించగలము అనుకుంటే పొరబడినట్లే. కొంచెం తెలివితేటలతో మీకు లేటెస్ట్ ఫ్యాషన్, ట్రెండ్ గురించిన పరిజ్ఞానం ఉన్నట్లయితే తక్కువ బడ్జెట్‌లో కూడా మీరు మీ నగలకు రిచ్ లుక్‌ను ఇవ్వగలగడమే కాకుండా ఇతరుల కంటే ప్రత్యేకంగా కనబడలారు.

ఈ రోజుల్లో లైట్ వెయిట్‌గా ఉండే పూసలతో తయారుచేసిన నగలు మార్కెట్లో అందుబాటులో ఉంటున్నాయి. అని కేవలం నెక్లెస్‌గానే కాకుండా చెవులకు దుద్దులు, మ్యాచింగ్ గాజులు, ఉంగరాలు కూడా లభ్యమవుతున్నాయి. ఇవి చాలా చౌకగా లభిస్తాయి. పార్టీలకు, ఫంక్షన్స్‌కు వెళ్ళేటప్పుడు ధరిస్తే గ్రాండ్‌గా ఉండటమే కాకుండా చూడటానికి ఆకర్షణీయంగా ఉంటాయి. డ్రస్‌కు మ్యాచ్ అయ్యేలా ధరిస్తే రిచ్ లుక్ వస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ఈవాళ నా కొచ్చే నిందలేవీ లేవు. భార్యను మోసగిస్తున్నాననుకోడానికి ఆమె కూడా లేదు. కూతుళ్ళు నన్నాదుకునేలా నిండుగా వున్నారు తప్ప. నా ఆదరణ కోసం చూడనే చూడరు.

ఆనాడు-

నన్ను కట్నాల వేదికపై కట్టిపడేసిన అమ్మ బంధం, కోడలంటే చాలాచాలా ఊహించుకొన్న నాన్న బంధం, పెళ్ళి కావాల్సిన చెల్లి బంధం ముఖ్యంగా -- ఈ బంధాల్ని గుర్తుచేస్తూ, నా సొంతాలోచనల్ని, ఆశల్నీ నిర్దయగా నలిపేసిన పిరికితనపు బంధం...

ఈ బంధాల వలయంలో-- మనసు దేబరమొహంతో దిక్కులు చూస్తున్న సమయంలో...

అంటే- సరిగ్గా నా పెళ్ళికి రెండేళ్ళ ముందు...

బి.ఇడి పూర్తయి, ఉపాధ్యాయునిగా చేరిన కొత్తలో... ఆకతాయి తనంతో, వయసానందపు పురవడిలో ఊహల పల్లకిలో పయనించే నేను- ఓ ట్రంకు పెట్టె తోడుగా రావిపాలెంలో అడుగుపెట్టాను.

నేనున్న ఇంటివాళ్ళు - మాకు కాస్త దూరపు చుట్టరికం వున్నవాళ్ళు. అన్న, వదిన, అంటూ వాళ్ళలో ఒకనిగా మిగిలిపోడానికి మున్నెళ్ళయినా పట్టలేదు. చిక్కని పల్లె వాతావరణం. అభిమానం తప్ప మరోటి వ్యక్తీకరించడం తెలీని మీగడలాటి మనస్తత్వమున్న ఆ పల్లీయుల మధ్య మధురాతి మధురంగా గడుస్తున్న రోజుల్లో

ఓ ఆదివారం-

అకస్మాత్తుగా- వదిన స్వరంతో పాటు మరో స్వరం. ఆ కొత్త స్వరం- కొత్త చివుళ్ళు ఆరగించిన కోకిల స్వరంలా వుంది.

చదివే 'బుచ్చిబాబు'ని బల్లపై గిరాటేసి, చూసేంతలోనే "సీతాపతీ" అంటూ కేకేసింది.

ఆ మాట కొస్తే -

మా ఆవిడ రాకముందే నా గుండె గదిలో ఒదిగి దాగిన వెన్నెలతో నవ్వుతూ గడిపితే తప్పెలా అవుతుంది? వెలవెలబోయిన వెన్నెల జీవితంలో దాపుగా వెళ్ళి చల్లని వెన్నెలను చూస్తూ గడపడమే తప్పా?

ఆనాడే నా పిరికి ఆలోచనలతో, బంధాల భయంతో నిజాయితీని నిలువునా పాతెయ్యక పోతే... నేనూ, వెన్నెలా- వెన్నెల జాలులో నవ్వి ఊసులు చెప్పుకుందుమో!..

ఇప్పటికైనా మించి పోయిందేమీ లేదు. నా కిప్పుడే బంధాలూ, బాధ్యతలూ లేవు.

ఏవో అనుభవాల కోసమో... క్షణికానందాల కోసమో కాదు సుమా!

జస్ట్... కాలం మరీ భారంగా, బరువుగా ఉండకుండా ఉండేందుకు కొత్త వాతావరణంలో కాస్త ఖుషీగా వుండేందుకు. వయసు నొసలుపై ముసలి రేఖలు పడే పడే గుర్తు రాకుండా వుండేందుకు. మిగిలిన నాల్రోజులూ నెమ్మదిగా నిండుగా, పండు వెన్నెలలా వుండేందుకు... జస్ట్- అంతే... ఫ్రెండ్లీ...

నే నెక్కడి కెళ్ళినా అడ్డగించే వారెవరూ లేరు. సీనియర్ సిటిజన్‌గా నా జీవితం నేను జీవించడానికి ఎవరి అనుమతీ అక్కరలేదు. ఈ వయస్సులో నా శీలాన్ని ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదు. జస్ట్ ఒక మార్పు కోసం!

వెళ్లాలి... 'వెన్నెల' దాపుగా, ఊసులాడేంత దాపుగా, మనసు సందడి విన్పడేంత దాపుగా వెళ్ళాలి... వెళ్ళి తీరాలి! తప్పకుండా వెళతాను..

తప్పేముంది?... ఏంలేదు... జస్ట్ -- ఫ్రెండ్లీ...

ఆనాడు తడబడిన నా అసమర్థతను క్షమించమని కోరుతూ అందుకు పరిష్కారంగా ...

ఏ బంధాల భయమూ, బాధ్యతల బరువూ లేని సీనియర్ సిటిజన్‌ని!

## సంతోషంలో కరీనా

ఇటీవల విడుదలైన 'మై ప్రేమ్‌కీ దీవానా హూ' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి మార్కులు కొట్టేస్తుండటంతో కరీనా కపూర్ సంతోషంలో మునిగి తేలుతోంది. ఇప్పటివరకూ ఆమె నటించిన ఏ ఒక్క చిత్రం హిట్ అని పేరు తెచ్చుకోకపోవడంతో నిరాశ చెద్ద కరీనా కెరీర్ ఇప్పుడిప్పుడే చిగురిస్తోంది. ఈ శుభ సందర్భంలో కరీనా కరణ్ జోహార్ చిత్రానికి రెమ్యూనరేషన్ తీసుకోకుండానే చెయ్యడానికి అంగీకరించిందట. కెరీర్ బాగుంటే డబ్బులు వాటంతట అవే వస్తాయన్న నిజాన్ని కరీనా ఇప్పటికే అర్థం చేసుకుంది.



"వస్తున్నా నొదినా" అంటూ ఆసక్తిగా లోనికెళ్ళాను.

మా వదిన వెనుక రెండు గుండ్రని కళ్ళు. ముంగురులతో మురిపించే తల. పిసరంత పసుపు కలిసిన అరుణారుణ మేనిఛాయ!

"ఏంటలా చూస్తున్నావ్? మా చినబాబాయి కూతురు... వెన్నెల ఉదయమే వచ్చింది. నీకేం పనిలేకపోతే మా రంగన్నింటిదాకా పంపించి రా."

అంత అందానికి తోడుగా... తేరుకోడానికి కొంత సమయం పట్టింది.

వెన్నెల నన్నే చూస్తోంది. ఆమె చూపులో నా చూపు చిక్కుకోవడంతో నాలో సిగ్గు బుగ్గయింది. తలొంచుకు ముందుకు కదిలాను. వెనుకగా అందం నడుస్తోంది.

దారిలో ఆమెతో మాట్లాడాలనిపించింది కానీ ఎలా ఆరంభించాలో తెలీక, గొంతు సరి చేసుకునే సమయానికి రంగన్నిల్లు వచ్చింది.

వెన్నెలయనా పెదవి విప్పింది కాదు. మాట్లాడలేకపోయిన నా పిరికి గొంతును పిసికి పారెయ్యాలనిపించింది.

వెన్నెల పది రోజులు పైగా వుంది. పెదవి కదిలితే కనకాంబరాలు రాలిపోతాయన్నట్టు కదిలించేదికాదు. కళ్ళతో మాత్రం ఏవో ఊసులు చెబుతున్నట్టు వుండేది. నాకూ మాట్లాడాలని వున్నా ఏలా ఆరంభించాలో తెలీక పైగా ఎదురుగా వదిన... గదిలో చేరి గుండె పొదలో వెన్నెలను కూచోబెట్టి. ఎన్నెన్ని ఊహల ఊసులు... మనసు పాడిన మౌన భాషా గీతికలు!

ఆవలిస్తే పేగులు లెక్కపెట్టగలదు మా వదిన. ఎలా పసిగట్టిందో, ఓ రాత్రి అన్నం వడ్డిస్తూ, "అడిగి చూడనా సీతాపతీ." అంది.

తేలు కాటేసిన దొంగ ముఖంతో నేను.

"అబ్బో, నాకు తెలుసులేవయ్యా... పది రోజులుగా మీ యిద్దరినీ గమనిస్తున్నాను. మా చిన బాబాయిని ఒప్పిస్తాను కానీ మీ అమ్మ కట్నమే ముఖ్యమంటుందటగా? వెన్నెల వాళ్ళు అంత ఉన్నవాళ్ళేం గాదు." అంది.

"అవునొదినా... మా అమ్మ కనే కట్నం కలలు తల్చుకుంటే భయమేస్తుంది. కాదంటే కాపురం కూడా చెయ్యనివ్వదు".

"పోనీ, కుండ మార్పిడికి వొప్పుకుంటుందా? వీళ్ళన్నయ్య సింగరేణిలో పని చేస్తున్నాడు. బావుంటాడు. గుణవంతుడు కూడా".

"కష్టం వొదినా, తన కోడలేమో మూడు లక్షలతో గడప తొక్కాలట! కూతురు కేమో ఆదర్శ వివాహం చేస్తుందట."

"బాప్ రే!"

"అందుకే వదినా. మా అమ్మ గుర్తొచ్చి, నా మనసెవరితోనూ పంచుకోలేకపోతున్నాను." నవ్వుతో... ఏడవలేక నవ్విన నవ్వుతో అన్నాను. వదిన మారు మాట్లాడలేదు. నేను పొడిగించనూ లేదు.

మరో రెండు రోజులకు వెన్నెల తిరుగు ప్రయాణమైంది. బస్ ఎక్కించి రమ్మని నన్నే పురమాయించింది మా వదిన. ఆమె మనసులో మేమిద్దరం వొకటి కావాలనే తపన వుంది. అలా జరిగితే బాగని నాకూ ఉంది.

బస్‌స్టాండ్‌లో కొబ్బరినీళ్ళు త్రాగుతూ, "నన్ను గుర్తుంచుకుంటారా?" అంది వెన్నెల.

అదే ఆమె నాతో మాట్లాడిన మొదటిమాటా. చివరి మాటా. నేనా మాత్రమైనా మాట్లాడకుండా గొంతు కడ్డంగా మా అమ్మ! నాన్న! చెల్లి!

ఇప్పుడు-

నా కా బంధాలేవీ లేవు. బాధ్యతల బరువూ లేదు. కనీసం ఇప్పుడైనా అప్పటి నా అస్సహాయతను క్షమించమని అడుగుతూ... జస్ట్... ఫ్రెండ్లీ.

వెళ్ళాలి... వెళ్ళి తీరాలి.

* * *

సాయంకాలం.

నా కిష్టమైన మల్లెపూరంగు లాల్చీ, పైజామా వేసుకొన్నాను. నా మనమడి కోసం తెచ్చిన సెంటు- స్ప్రే చేసుకున్నాను. పెద్దమ్మాయి కొని పెట్టిన కొత్త చెప్పులు బయటకు తీశాను. వయసు నొసలుపై ముసలి రేఖలున్నా అవీ అందంగానే వున్నాయి. అయినా శరీరానిదేముంది? అంతా మనసు మహిమ.

గుండెలోతుల్లో గమ్మత్తుగా వుంది. చప్పిడి దవడల్లోకి నవ్వొస్తోంది. గొంతు కూని రాగం అందుకుంది. అంతా కొత్తగా... వసంతాన్ని పులుముకొన్న బోడి చెట్టులా వుంది మనసు.

వెన్నెల యిచ్చిన చిరునామా ప్రకారం తలుపు తట్టాను.

తలుపు తీసింది వెన్నెల. పసిమి పండు మొహం. నీలి చారల్లో చిక్కుకున్న గుండ్రని కళ్ళు... అదోలా... అశ్చర్యమో, ఆనందమో, తెలీని చూపుతో 'రండి' అంటూ లోనికి నడిచింది.

"ఎలా వున్నావు వెన్నెలా?" కూచున్నాక, ఆమె అందించిన చల్లని నీళ్ళు త్రాగాక, నింపాదిగా అన్నాను.

"ఊ...' అని ఓ క్షణం కన్నెత్తి, రెప్పనార్చి, సముద్ర గాంభీరాన్ని గొంతులో 'శృతి చేసి, "ఇదిగో... యిలా..." అంది. ఆ వెంటనే తన సంతానం గురించి చనిపోయిన తన భర్త గురించీ చెప్పదగినవి చెప్పి, ...యిప్పుడే వస్తా.." అంటూ లోనికి వెళ్ళింది.

గోడమీద నలుగురైదుగురు దేవుళ్ళు. వాళ్ల మధ్యలో భర్త ఫోటో... అందంగానే వున్నాడు. అన్ని ఫోటోలకూ ఒకే రకం చమికీ దండలు.

వెన్నెల ఓ సాసర్‌లో రెండు అరటి పళ్ళు తెచ్చి, "తినండి" అంటూ ముందుంచింది.

"నువ్వుకూడా తిను వెన్నెలా! రా, యిద్దరం కలిసి తిందాం." అనాలనిపించింది. గొంతులో వెలక్కాయలాటిదేదీలేదని తెలుసు. కాని అనలేకపోయాను.

ఛీ...ఛీ... వెధవ గొంతు. అవసరానికి ఆదుకోదు గదా!

లోపల గదిలో చిన్న పిల్లాడి ఏడుపు.

వెన్నెల కుర్చీలోంచి దిగ్గున లేచింది. "నా మనువడు... జ్వరంగా వుంది. హాస్పిటల్‌కి తీసుకెళ్లాలనుకుంటుంటే మీ రొచ్చారు."

"నేను అరటి పళ్ళు తినను వెన్నెలా, షుగర్ కంప్లయింట్." అన్నాను నెమ్మదిగా... మనసులో చెరిగిపోతున్న బొమ్మలు.

"అయితే వెళ్ళిరా, సీతాపతీ" అంటూ లోనికి నడిచింది వెన్నెల. మనుమడిని ఊరడిస్తూంది.

నెమ్మదిగా లేచాను. నా యింటికేసి అడుగులేస్తూ కదిలాను. *

